స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో గుంటూరుకి జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్

7న భోపాల్‌లో అవార్డు అందుకోనున్న మేయర్, కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్) చేపట్టిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో గుంటూరు నగరానికి జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్, దక్షిణ భారతదేశంలో గుంటూరు నగరానికే ర్యాంక్ దక్కిందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ పోటీల్లో జాతీయ స్థాయిలో 131 నగరాలు పోటీ పడ్డాయని, అందులో 10 లక్షలలోపు జనాభా కేటగిరిలో గుంటూరు నగరానికి 3వ ర్యాంక్ దక్కిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఈ అవార్డ్ ఒక్క గుంటూరు నగరానికే దక్కడం గర్వకారణమన్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి 131 నగరాల్లో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అంశాల్లో పరిశీలించి, 2023-24 ఆర్థిక ఏడాదికి ఉత్తమ నగరాలను సిఫార్స్ చేసిందన్నారు. అవార్డ్‌ను సెప్టెంబర్ 7న మధ్యప్రదేశ్ లోని భోపాల్ నగరంలో కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తారని తెలిపారు. నగర ప్రజలు, అధికారుల సహకారంతోనే జాతీయ స్థాయిలో గుంటూరు నగరానికి ఉత్తమ ర్యాంక్ అందిందన్నారు. 10 లక్షలలోపు జనాబా కేటగిరిలో తొలి మూడు స్థానాల్లో వరుసగా అమరావతి, మోర్దాబాద్, గుంటూరు నగరాలు నిలిచాయని, 3 లక్షలలోపు జనాభా కేటగిరిలో పర్వనో, కలాంబ్, అంగుల్ నగరాలు తోలి మూడు స్థానాలు సాధించాయని తెలిపారు.

కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని ధరణికోట గ్రామంలో డీఎంఎఫ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ముస్లిం కమ్యూనిటీ హాల్ పనులను స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే డీఎన్‌టీ కులాలకు భవిష్యత్తు

- కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే డీఎన్‌టీ కులాలకు భవిష్యత్తు ఉంటుందని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర బిసి విభాగం కన్వీనర్ కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏపీ ఎన్‌టీ, ఎస్ఎన్‌ఐ, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు దేవేళ్ళ మల్లిఖార్జునరావు అధ్యక్షతన 72వ డీఎన్‌టీ విముక్తి దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఎంబీసీ కార్పొరేషన్‌ని మరలా పునరుద్ధరించి సంచార, విముక్త జాతులకు ఆర్థిక పరమైన సహకారం అందించాలని డిమాండ్ చేసారు. వీరంకి గురుమూర్తి, తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, సింహాద్రి కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - తెనాలి : వార్డులలోని సమస్యలపై పలువురు వైయస్ఆర్‌సిపి, టీడిపి కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. వాటిని పరిష్కరించాలని కోరటంతో పాటు అభివృద్ధి పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అధధ్యక్షతన తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని గురువారం కౌన్సిల్ హాలులో నిర్వహించారు. ముందు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి కాంట్రాక్టు నియామకాలకు సంబంధించిన ప్యానల్ కమిటీని ప్రకటించారు. కమిటీలో వైయస్ఆర్‌సిపి కౌన్సిలర్‌లు కొమరబత్తిని జయపాల్, ఆవుల కోటయ్య, తిరుమలశెట్టి సామ్రాజ్యంలు ఉన్నారు. అనంతరం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. చైర్‌పర్సన్ ప్యానల్ కమిటీ సభ్యులుగా వైయస్ఆర్‌సిపి కౌన్సిలర్లు అన్నాబత్తుని పద్మజ, పెదలంక లక్ష్మీలావణ్య, షేక్ దుబాయ్ బాబు, పేరం సంజీవరెడ్డిలను నియమిస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలోని డ్రైనేజి, మంచినీటి పైపుల లీకేజీ, రోడ్లు, కాల్వల నిర్మాణం వంటి పలు సమస్యలను తెలియజేశారు.

రాష్ట్రానికి నూతన ఆవిష్కరణలు అవసరం

ఏపీ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి

డాక్టర్ జి.పార్ధసారధివర్మ మాట్లాడుతూ విద్యార్థులు తొలుత చిన్న తరహా పరిశ్రమలపైన అవగాహన పెంచుకోవాలన్నారు. తమ వర్సిటీలో ఉన్న ఏసీఐసీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్‌కు నూతన ఆవిష్కరణలు ఎంతగానో అవసరమని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి అన్నారు. ఆగస్టు 31 నూతన ఆవిష్కరణల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్‌కు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు అన్ని యూనివర్సిటీలకు నూతన ఆవిష్కరణల వారోత్సవాలు చేయాలని ఆదేశాలను పంపినట్లు తెలిపారు. కేఎల్ వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ మాట్లాడుతూ విద్యార్థులు తొలుత చిన్న తరహా పరిశ్రమలపైన అవగాహన పెంచుకోవాలన్నారు. తమ వర్సిటీలో ఉన్న ఏసీఐసీ కేంద్రం ద్వారా రాష్ట్రంలో ఉన్న విద్యార్థులందరూ నూతన ఆవిష్కరణలు చేపట్టవచ్చునని స్పష్టం చేశారు. ఐదు కోట్ల రూపాయలు వరకు ఏసీఐసీ పరిధిలో నిధులు ఉన్నాయన్నారు. నూతన ఆవిష్కరణ చేపట్టిన విద్యార్థి పరిణీతిని బట్టి రూ.10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు నిధులు మంజూరు అవుతాయన్నారు. కేఎల్‌యూలో ఉన్న ఈ మంచి అవకాశాన్ని రాష్ట్రంలో ఉన్న అన్ని కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ కె.శరత్, ఏసీఐసీ సీఈఓ వి.రమణ్ కాంత్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, కేఎల్ టిప్ సీఈఓ అలోక్ గోవిల్, మేనేజర్లు బాబు హరికృష్ణ, టి.మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల పొట్టకొట్టేలా ప్రభుత్వ చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి : దస్తావేజు లేఖరుల పొట్టకొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉండటం శోచనీయమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన విధానం వలన దస్తావేజు లేఖరుల వ్యవస్థ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఆధార్ ఓటీపీ సంఖ్యల ఆధారంగా జరిగే లావాదేవీల వలన ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు. ఈ నూతన విధానం అమలు జరిగితే తమ బ్రతుకులు దుర్భరమవుతాయని తమకు ఆత్మహత్యలే శరణ్యమంటూ దస్తావేజు లేఖరులు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా దస్తావేజు లేఖనంతో ఉపాధి పొందుతున్న వేలాది మంది దస్తావేజు లేఖరుల పొట్టకొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని మంగళగిరి నియోజకవర్గ సీపీఎం నాయకులు జీవీ రాఘవులు అన్నారు. దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ రెండో రోజులో భాగంగా దస్తావేజు లేఖర్ల సంఘంకు తమ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్వర్ణం తిరుపతిరావు, ఉయ్యూరు భవాని, తొకటి ప్రవీణ్ కుమార్, మక్కెన ప్రకాష్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు, ఇంజనీరింగ్ సిబ్బంది చంద్రమౌళి, సందీప్ కుమార్, మధుసూదన్, శ్రీను, సుబ్బారావు రాఖీలు కట్టించుకుంటూ సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఆశీర్వదిస్తూ జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు నాసరయ్య మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ళు అనుబంధం వెలకట్టలేనిదని అన్నారు. నేటి సమాజంలో ఆడపిల్లల మీద జరుగుతున్న అఘాయిత్యాలు, దుర్మార్గాలను ప్రభుత్వం అదుపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వాసంత్ నాయక్, మహిళా అధ్యక్షురాలు సురేఖ, దిలీప్ సాయి, బీటెక్ కన్వీనర్ సింధు తదితరులు పాల్గొన్నారు.

తాగు, సాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారంలో మోసం చేసిన వైసీపీ

విశాలాంధ్ర-బొల్లాపల్లి : తాగు, సాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం పల్నాడు ప్రాంత ప్రజలను మోసం చేసిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. యువగళం లోకేష్ పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం యువగళం సంఘీభావ పాదయాత్ర బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం నుంచి ప్రారంభమై మండల కేంద్రం బొల్లాపల్లి వరకు కొనసాగింది. పాదయాత్రలో ప్రజలను ఉద్దేశించి జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ 2710 కిలోమీటర్లు 200 రోజులు నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి సీఎం జగన్‌మోహన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తూ లక్షల కోట్లు దండుకుంటున్న జగన్ రెడ్డికి అందరికంటే ధనవంతుణ్ణి కావాలనే ధన పిశాచి పట్టిందని అన్నారు. ఎన్నికలకు ముందు పల్నాడు, వినుకొండ నియోజకవర్గ ప్రజలకు చేసిన వాగ్దానాలను సీఎం, ఇక్కడ ఎమ్మెల్యే బ్రహ్మా నాయుడు మరిచారని అన్నారు. అంతేకాకుండా టీడీపీ ప్రభుత్వంలో ఇంటింటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు రూ.600 కోట్లు నిధులు వాటర్ గ్రిడ్డు పథకం ద్వారా తెచ్చి టెండర్లు ప్రక్రియ పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వం దానిని మూలనపడేసి ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను మరిచి గాలికి వదిలివేసారని దీనికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు సమాధానం చెప్పాలని జీవీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, బారెడ్డీ వెంకటేశ్వర రెడ్డి, పెసలు వెంకట నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు జరపాల గోవింద నాయక్, గుంటూరు సాంబశివరావు, తిరుమలశెట్టి బాలయ్య, మాదినేని ఆంజనేయులు, పఠాన్ ఆయుబ్ ఖాన్, ఆళ్ల మన్నయ్య, వాసుదేవ రెడ్డి హనుమాన్ నాయక్, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, పీవీ సురేష్ బాబు, గోరంట్ల హనుమంతరావు, గడిపూడి విశ్వనాథం, గన్నమనేని వెంకయ్య, మూత్తినేని ఏడుకొండలు, గద్దే వీర మస్తాన్‌రావు, రాపర్ల జగ్గారావు, అయినాల కోటేశ్వరరావు, సౌదాగర్ జానీ భాష, కర్నాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేతిపని వృత్తిదారులకు కేంద్రప్రభుత్వ సాయం

విశాలాంధ్ర - తెనాలి : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హత గల చేతి పని వృత్తిదారులకు ఉచితంగా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఉచితంగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించడానికి స్వచ్ఛంద సేవా సంస్థ ముందడుగు వేసింది. ఈ మేరకు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా గురువారం స్థానిక రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చెప్పులు కుట్టుకునేవారు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులు, దర్జీలు, క్షురకులు, తాపీ పని చేసుకునే వారు, చేపల వలలు తయారు చేసుకునే వారు, పడవల తయారీదారులు, బట్టలు ఉతికేవారు, పూల వ్యాపారం చేసుకునే వారు, శిల్పకారులు, బొమ్మలు, సుత్తులు, బట్టలు, చీపురులు, తాళాలు తయారు చేసుకునే వారు తదితర చేతివృత్తులు చేసుకునే వారు ఈ పథకానికి అర్హులని వివరించారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయడానికి ఆయా చేతిపని వృత్తిదారుని పేరు, చేస్తున్న చేతివృత్తిని తెలియజేస్తూ ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్‌కార్డుకు అనుసంధానమైన ఫోన్ నెంబరు ఫోటోస్టాట్ కాపీలను తెనాలి, సుల్తానాబాద్ ఆలపాటి నగర్‌లోని రత్నఫార్చ్యూన్ కళ్యాణ మండపంలో అందజేయవలసిందిగా ఆయన తెలిపారు. క్యాంప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న చేతిపని వృత్తిదారులకు వారం రోజులు ఇచ్చే శిక్షణలో రోజుకు రూ. 500/-లు చెల్లిస్తామని, శిక్షణ పూర్తయిన వారికి రూ. 15 వేలు విలువ గల పనిముట్లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కేవలం 5శాతం వడ్డీతో తొలి విడతలో లక్ష రూపాయలు అప్పును 18 మాసాలలో చెల్లించేలా మంజూరు చేస్తుందని, రెండో విడతలో రెండు లక్షల రూపాయలు అప్పు 30 మాసాలలో తిరిగి చెల్లించేలా బ్యాంకుల నుండి మంజూరు చేస్తుందని వివరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయడానికి అయ్యే ఖర్చును కామన్ సర్వీస్ సెంటర్‌కు తమ స్వచ్ఛంద సంస్థ చెల్లిస్తుందని చెప్పారు. కుటుంబంలో ఒకరు మాత్రమే ఈ పథకానికి అర్హులని చెప్పారు. చేతిపని వృత్తిదారులు ఉపయోగించుకుని ఆయా వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ ప్రతినిధి దాసరి శివన్నారాయణ, ఉత్తరప్రదేశ్ నటుడు అమీర్ చౌదరి, చేతిపని వృత్తిదారుడు బండ్ల రమణయ్య పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 122 వార్డు వాలంటీర్ల పోస్టులను భర్తీ చేయుటకు సెప్టెంబర్ 2న అన్ని వార్డు సచివాలయాల్లో నోటీసు బోర్డుల్లో ఖాళీల వివరాలను ప్రచురిస్తామని నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 3 నుండి 6 వరకు ఆన్లైన్ ద్వారా వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకొనవచ్చునని పేర్కొన్నారు.

2న ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ స్నాతకోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కొనసాగుతున్న ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ప్రెసిడెంట్, మాజీ డీఎస్టీ సెక్రెటరీ డాక్టర్ అశుతోష్ శర్మ గౌరవఅతిథిగా హాజరవుతున్నారు. నానో టెక్నాలజీ రంగంలో విశేషమైన సేవలు అందించిన డాక్టర్ అశుతోష్ శర్మకు యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనుంది. 2017లో ప్రారంభమైన ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అనతి కాలంలోనే అంతర్జాతీయంగా విశేషమైన గుర్తింపు పొందింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులను దక్కించుకుంది. బోధన, పరిశోధనల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ఐఐటీలతో పోటీ పడుతోంది.

883 మంది విద్యార్థులకు డిగ్రీలు :

3వ స్నాతకోత్సవం సందర్భంగా 883 మంది విద్యార్థులకు ఇంజినీరింగ్ డిగ్రీలు, మెడల్స్ ప్రదానం చేయనున్నారు. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా వీటి ప్రదానం జరుగనుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 17 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఆరుగురికి సిల్వర్ మెడల్స్, ఇద్దరికి బ్రాంజ్ మెడల్స్ ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా మరో 13 పీహెచ్ విద్యార్థులకు డిగ్రీలు అందజేయనున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న స్నాతకోత్సవ కార్యక్రమం మధ్యాహ్నం 1.30 గంటలకు ముగియనుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్, ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులు పాల్గొంటున్నారు.

'ఎన్నారై'లో లేజర్ వైద్య విధానంపై వర్క్‌షాప్

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకాని ఎన్నారై మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ సర్జికల్ స్కిల్ ల్యాబ్‌లో జనరల్ సర్జరీ, వాస్కులర్ సర్జరీ విభాగాల ఆధ్వర్యంలో హాండ్స్ ఆన్ అత్యాధునిక లేజర్ వైద్య విధానంపై వర్క్‌షాప్ నిర్వహి ంచారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ సర్జరీ విభాగాల వైద్యులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా లేజర్ చికిత్సకు సంబంధించి నూతన వైద్యవిధానాలపై, వాటి పనితీరుపై చర్చించారు. కుట్లు పద్ధతి లేకుండా లేజర్ విధానం ద్వారానే వ్యారికోస్ సిరలకు చికిత్స విధానాన్ని క్షుణ్ణంగా నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యక్ష పద్ధతిలో ఈ పనితీరును చేసి చూపారు. ఈ శస్త్రచికిత్స విధానం ఎన్నారై హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేసే సదుపాయం ఉందని వైద్యులు తెలిపారు. వాస్కులర్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సురేష్ రెడ్డి, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివశంకర్, డాక్టర్ సుష్మ సూరపనేని, డాక్టర్ అనురూప్, డాక్టర్ మల్లిఖార్జున రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతి, శ్రేయస్సే గుంటూరు ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : విద్యార్థుల ప్రగతి, శ్రేయస్సే లక్ష్యంగా గుంటూరు ఇంజనీరింగ్ కళాశాల పనిచేస్తుందని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు అన్నారు. స్థానిక యనమదలలో గల గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో 2023వ సంవత్సరానికి ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఛైర్మన్ కోయి సుబ్బారావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూనివర్సిటీ సిలబస్‌తో పాటుగా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం, ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌లో కూడా పాల్గొని నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని తెలిపారు.

CHANGE OF NAME

I, **SALECHA SAROJ DEVI** (Old Name) W/o **RAJENDRA KUMAR**, resident of D.No.24-11-36, Rajbhavan, Velaga Chettu Vari Street, R.Agraharam, Guntur -522003, Guntur District, Andhra Pradesh, India, have changed my name to **SAROJ DEVI**. Hereafter my name is known as **SAROJ DEVI**.

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు..నోరు అదుపులో పెట్టుకో : సీపీఐ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే ఎంతైనా బాగుంటుందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. గురువారం శివయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎన్ఎస్పి కాలనీలో 30వ తేదీన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణని సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావుని మారుతి వరప్రసాద్‌లను ఆయనెవరు ఈయనెవరు మసీదు మాన్యం అమ్ముకోవడానికి అని పదేపదే అదే తప్పుడు మాటలు గత విలేకరుల సమావేశాల్లో అనేకసార్లు మాట్లాడడం సిగ్గుచేటైన విషయం అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యాపారం చేస్తున్న భూముల్ని పేదలకు పంచామని ఆనాడు ఏ మసీదు కింద ఉన్న భూమిని మేము పంచలేదని అది పట్టణంలో పెద్దలందరికీ తెలుసునని ఆయన అన్నారు అనేకసార్లు చెప్పినా అబద్ధాలు నిజం చేయాలని ఆత్రుతతో కమ్యూనిస్టుల మీద బురద జల్లి నిందలు వేస్తే గొప్పవాడిని అవుతానని అనుకుంటున్నాడే మోనని అన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడైనా భూములు పేదలకు పంచారు తప్ప అమ్ముకుంటున్నారనే మాటలు తప్పుడు మాటలని అలాంటి తప్పుడు మాటలు మాట్లాడి గొప్పవాడిని అవుదాం అనుకుంటే అది పగటి కలలేనని ఆయన అన్నారు. కమ్యూనిస్టుల జోలికి వచ్చినవాడు ఎవరు బాగు పడలేదని ప్రజలు ఛీత్కరించుకుంటారు అని ఆయన అన్నారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు దేశ చరిత్రలో బోర్డు తిప్పేసిన అనేక కంపెనీలు నష్టపోయిన ఖాతాదారులకు రూపాయి కూడా ఇవ్వని పరిస్థితుల్లో అగ్రిగోల్డ్ సంస్థ పైన పోరాడి ప్రభుత్వం ద్వారా సుమారు 1000 కోట్ల రూపాయలు తొమ్మిది లక్షల మంది ఖాతాదారులకు పోరాడి ఇప్పించారని ఇది నగ్న సత్యం అని అలాంటి నాగేశ్వరరావుని తేలికగా మాట్లాడడం సిగ్గుచేటు అయిన విషయమన్నారు. ఈ తప్పుడు అభి యోగాలకు వినుకొండ కమ్యూనిస్టు పార్టీ నాయకులు అనేకసార్లు సమాధానం చెప్పారని తాటాకు చప్పుళ్ళకు కమ్యూనిస్టులు బెదరరని ఆయన అన్నారు. మే నెల 17వ తేదీన వినుకొండలో మండల ఆఫీసు వద్ద జరిగిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడారని రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావును బ్రహ్మానాయుడు పదేపదే ఆయనెవరు నువ్వు ఎవరివి ఇక్కడికి రావడానికి మీకేంటి సంబంధం ఈ భూములు పంచడానికి మీరెవరు అని నోటి దురుసుగా మాట్లాడటం వలన రామకృష్ణ నోరు అదుపులో పెట్టుకోమని లేని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని అనడం నిజమేనన్నారు. కానీ ఆగస్టు 27వ తేదీ సిపిఐ బస్సు యాత్ర సందర్భంగా వినుకొండలో జరిగిన బహిరంగ సభలో రామకృష్ణ గాని ముప్పాళ్ళ నాగేశ్వరరావు గాని ఎవరినీ వ్యక్తిగతంగా మాట్లాడలేదని కానీ బ్రహ్మానాయుడు మాత్రం ఆగస్టు 30న విలేకరులతో మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకుల్ని మరల ఏదో కోస్తానని నోటు దురుసు మాట మాట్లాడడం అతని అహంకారానికి నిదర్శనం అన్నారు. జగనన్న కాలనీకి ఇచ్చిన భూమికి వచ్చిన ఆదాయం పశువులేరు వాగు వద్ద కొన్న 100 ఎకరాలు ఆ భూమిలో ప్రభుత్వ భూమి ఆ ప్రభుత్వ భూమిని తనదిగా మార్చుకొనుటకు అధికారుల వత్తాసు కొండలను తవ్వి వేల ట్రక్కులు మట్టిని తమ భూముల్లో మెరకలు పోసుకొనుటకు ప్రభుత్వం మీకు మంచి అవకాశం ఇచ్చిందా ఇదేనా మీ నీతి పశువులేరు వద్ద వెంచర్లు వేస్తుంటే ఇది ప్రభుత్వ భూమి అని విలేకరుల సమావేశంలో గోల చేసిన మీరు మరలా మీరే కొత్తగా వెంచర్లు వేసే వారికి ప్రారంభోత్సవం ఎలా చేస్తారో ప్రజలకు బాగా అర్థం అవుతుందన్నారు. మేం అధికారం కోసం పోరాడడంలే ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నాం అది తెలుసుకొని నోరు అదుపులో పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడితే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు సిపిఐ పట్టణ కార్యదర్శి జిల్లా రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సుబ్బారావు సిపిఐ వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు సిపిఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విభిన్న ప్రతిభావంతులకు నియామక ఉత్తర్వులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో ఉద్యోగాలు పొందిన విభిన్న ప్రతిభావంతులకు గురువారం కలక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలసి నియామక ఉత్తర్వులు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 49 విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టుల ఖాళీల భర్తీ కోసం స్పెషల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందన్నారు. మెరిట్ జాబితాపై పారదర్శకంగా అభ్యంతరాలు స్వీకరించి అర్హత ప్రామాణికంగా మెరిట్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. నియామక ఉత్తర్వులు పొందిన వారు బాధ్యతగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. డీఆర్వో చంద్ర శేఖర రావు, విభిన్న ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త, తదితరులు పాల్గొన్నారు.

యువగళంతో టీడీపీ ప్రభంజనం

కోవెలమూడి రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర 200 రోజులకు చేరుకున్న సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆధ్వర్యంలో గురువారం స్థానిక సాయిబాబా రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర జరిగింది. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేష్ అడిగిన ప్రశ్నలకు బదులు ఇవ్వలేని ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ప్రజల మధ్యలోనే ప్రభుత్వంపై పోరాటం చేశారని అన్నారు. చీకటి జీవోలతో, అల్లరి మూకల బెదిరింపులతో అడ్డంకులు సృష్టించినా ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన నాయకుడు లోకేష్ అని ప్రశంసించారు. తప్పకుండా భవిష్యత్తు తరానికి నారా లోకేష్ మంచి నాయకత్వం అందించగలరని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు సింహాద్రి కనకచారి, నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఫాస్ట్రాక్ బ్రాండ్ అంబాసిడర్‌గా విజయ్ దేవరకొండ

విశాలాంధ్ర - గుంటూరు: భారతదేశపు ప్రతిష్టాత్మక మైన వాచ్, యాక్సెసరీస్ బ్రాండ్ ఫాస్ట్రాక్ తమ కొత్త బ్రాండ్ ప్రచారం 'బీ బోల్'తో మళ్లీ యువత నాడిని పట్టుకుంది. విరుద్ధమైన ఆలోచనలు, నమ్మకాలు, వైఖరులను కలిగిన యువత యొక్క అప్రయత్నపు నిర్ణయాలను ఈ ప్రచారం వేడుకగా జరుపుకుంటుంది. బీ బోల్ ద్వారా, ఫాస్ట్రాక్ ఈ కొత్త యుగాన్ని యువత యొక్క అన్ని వ్యక్తీకరణలను మరీ ప్రత్యేకంగా ఫ్యాషన్‌లతో స్వాగతించింది. ఈ ప్రచారంలో దేశమంతా ఇష్టపడే యువ సూపర్ స్టార్ విజయ్ దేవరకొండ ఇప్పుడు ఫాస్ట్రాక్ బ్రాండ్ అంబాసిడర్‌గా కనిపించనున్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలైన **రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు):- (1) ఎం/ఎస్. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఏజెన్సీస్, దాని యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఎం.వెంకటపతిరెడ్డి (రుణగ్రహీత) (2) శ్రీ మున్నం వెంకటపతిరెడ్డి, తండ్రి నరసింహారెడ్డి మున్నం (సహ-రుణగ్రహీత) (3) శ్రీ మున్నం నరసింహారెడ్డి, తండ్రి సాంబిరెడ్డి (సహ-రుణగ్రహీత) (4) శ్రీమతి మున్నం నిర్మల, భర్త నరసింహారెడ్డి** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిపి తేదీ: **23.06.2023** నాటికి **రూ.22,88,356/- (ఇరవైరెండు లక్షల ఎనభైఎనిమిది వేల మూడు వందల యాభై అరు రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : జూన్ 26, 2023 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేదీ: జూన్ 28, 2023**న వార్తాపత్రికలో ప్రచురించడమైనది.

రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **ఆగస్టు 29, 2023** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ **ఆస్తితో** ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృచ్ఛిక ఖర్చుల వగైరాలతో కలిపి **23.06.2023** నాటికి **రూ.22,88,356/- (ఇరవైరెండు లక్షల ఎనభైఎనిమిది వేల మూడు వందల యాభై అరు రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-ఎ-ఆస్తి వివరాలు
(ఎఫ్ఎఫ్ఎస్ఎల్‌కు తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు)

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, అడివి గ్రామ పంచాయతీ ఏరియా, కప్పలవారిపాలెం ఏరియా, అడివి గ్రామం, డి.నం.225/1బి డి.నం.5-103, అసెస్‌మెంట్ నం.346, ఏసీసీ షీటెడ్ వరండా కలిగియున్న ఆర్‌సిసి భవనంతో 484 చదరపు గజాల విస్తీర్ణపు ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** పంచాయతీ బజార్, **దక్షిణం:** 8 గజాల వెడల్పు దారి, **పడమర:** కొంత విస్తీర్ణం మున్నం వెంకటేశ్వర్లు రెడ్డి మరియు కొంత విస్తీర్ణం మున్నం పోతురాజురెడ్డి యొక్క ఆస్తి. **ఉత్తరం:** పంచాయతీ బజార్. ఈ సరిహద్దుల పరిధిలో 484 చదరపు గజాలు లేదా 404.67 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం. 480 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం మరియు 488 చదరపు అడుగుల ఏసీసీ షీట్ పైకప్పు కలిగిన వరండా. శ్రీ మున్నం వెంకటపతి రెడ్డి సొంత ఆస్తి

సం/-
(అధీకృత అధికారి)
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

తేదీ : 29/08/ 2023
ప్రదేశము : గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

ఇ.టి.నెం.70/2023-24 తేది: 30-08-2023

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ 70/2023-24

మొత్తం పనుల సంఖ్య	- 02
అంచనా మొత్తం	- రూ.2,43,00,000/-
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది	- 18-09-2023 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	- 18-09-2023 సా॥ 3:15 గం॥లకు

కమిషనర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

కర్ణాటక తరహాలో ఏపీ ఓటర్లలో చైతన్యం రావాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కర్ణాటక తరహాలో ఏపీ ఎన్నికల్లో మేధావులు ఓటర్లను చైతన్యం చేసి రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తేవాలని జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో 'రాష్ట్ర హక్కుల సాధనకు ఓటరు చైతన్య ఉద్యమం'అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం గురువారం జరిగింది. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పని తీరుతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, చైతన్యవంతమైన ఏపీ ప్రజలు రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ ఓటర్లు రాజకీయ పార్టీల మాయమాటలకు లొంగరాదని కోరారు. అధికారమే పరమావధిగా పరస్పరం కత్తులు దూసుకునే రాష్ట్ర అధికార, ప్రతిపక్షాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మాత్రం రెండు పార్టీలు ఒకే రాజకీయ విధానాన్ని అనుసరిస్తూ పదేళ్ళ విలువైన సమయాన్ని మంటకలిపి విభజన హామీల అమలు అమలు చేయని దౌర్భాగ్యులు అని ధ్వజమెత్తారు. జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిన ప్రత్యేక హోదా ముగిసిపోయిన అధ్యాయమని చెప్పడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏపీని దగా చేయడమేనన్నారు. ఈ నేపథ్యంలో మేధావులు, సామాజిక కార్యకర్తలు, ఆలోచనాపరులు ఓటర్లలో చైతన్యం తెచ్చే బాధ్యతను తీసుకోవాలని కోరారు. జేడీఎఫ్ కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అరాచకీయం ఆంధ్రప్రదేశ్‌లో ఉందని, విధానాల ప్రాతిపదికన పని చేయాల్సిన అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అధికారమే పరమావధిగా కత్తులు దూసుకుంటూనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మాత్రం రెండు పార్టీలు ఒకే రాజకీయ విధానాన్ని అనుసరిస్తూ పదేళ్ళ విలువైన సమయాన్ని మంటకలిపి విభజన హామీల అమలులో నైతిక బలహీనతలతో ఏపీని దగా చేసిన కేంద్ర ప్రభుత్వానికి దాసోహం అంటూ రాష్ట్రానికి ద్రోహం చేశారని దుయ్యబట్టారు. బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ డబ్బు ప్రభావం ఎన్నికల్లో ప్రమాద స్థాయికి చేరిందన్నారు. ఆప్ నాయకులు డాక్టర్ తాతా సేవకుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రాజకీయ పార్టీలు పోటీపడి ప్రజలను కులాలుగా, ఉపకులాలుగా, మతాలుగా విడగొట్టేస్తున్నాయని ధ్వజమెత్తారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పౌరులందరికీ వారి కాళ్ళపై నిలబడే ఆర్థిక స్వావలంబన కల్పించడం ప్రభుత్వ కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మేడా శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు నళినీకాంత్ విధానాల ప్రాతిపదికన ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసినపుడు ప్రజాస్వామ్యం విజయవంతమవుతుందన్నారు.

పిలిస్తే రాలేదు..అందుకే అరెస్టు



విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలో టీడీపీ గురజాల నియోజకవర్గ కో ఆర్డినేటర్‌ను కిడ్నాప్ చేసారని వస్తున్న వదంతు లను పిడుగురాళ్ల పట్టణ సీఐ వీరంజనేయులు ఖండించారు. 2021-22 సంవత్సరంలో ధర్నా, ర్యాలీలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన కేసుల దృష్ట్యా 41ఏ నోటీస్‌లు ఇవ్వడానికి పలుమార్లు పిలిచిన రాకపోవడంతో గురువారం ఉదయం అరెస్ట్ చేయటం జరిగిందని కిడ్నాప్ అయినట్టు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని పిడుగురాళ్ల పట్టణ సీఐ వీరాంజనేయులు తెలిపారు.

రాఖీ వేడుకల్లో ఎమ్మెల్యే శంకరరావు

విశాలాంధ్ర-పెదకూరపాడు : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు కుటుంబ సభ్యులు, తోబుట్టువులతో కలిసి జరుపుకున్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో రాఖీ పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, సతీమణి నంబూరు వసంతకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే తోబుట్టువులు ఆయనకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో తనకు ఎంతో ప్రేమను పంచిన ప్రతి సోదరీమణికి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. తనను ఆదరించి ఆదరణ చూపుతున్న అక్కచెల్లెమ్మలకు ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు. వైసీపీ నాయకులు భాష్య ఆంజనేయులు, సత్యం రాజు, దర్శి వెంకటేశ్వరరావు, బాబురావు పాల్గొన్నారు.

కాశయ్యను పరామర్శించిన సీపీఐ నేతలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఎయిమ్స్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్యను కొలనుకొండలోని ఆయన నివాసంలో గురువారం ఇందిరా నగర్ శాఖ కార్యదర్శి ఉడత శ్రీనివాసరావు, కోలా సీతారామయ్య, మిట్టకోలు వెంకటేశ్వరరావు, బాణాల సూరిబాబు తదితరులు పరామర్శించారు.

పరామర్శించిన వైసీపీ నాయకులు



విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకి ఫ్యాక్చర్ అయి ఆపరేషన్ చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్యను బుధవారం వైసీపీ మాజీ కౌన్సిలర్‌లు కేళి వెంకటేశ్వరరావు, ఎండీ గోరె బాబు, మాచర్ల అబ్బు కాశయ్యని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

యువగళం పాదయాత్రకు యరపతినేని సంఘీభావం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్నందుకు సంఘీభావంగా నారా లోకేష్‌కు అభినందనలు తెలుపుతూ గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలు, అభిమానుల మధ్య పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఆంధ్రా బ్యాంక్ మీదుగా తిరిగి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజక వర్గంలోని అన్ని మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తుళ్ళూరు : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన గురువారం తుళ్ళూరులో చోటుచేసుకుంది. పెదపరిమి గ్రామానికి చెందిన కొల్లి సాంబిరెడ్డి ద్విచక్రవాహనంపై వెళుతుండగా అనంతవరం నుంచి పెదపరిమి వైపు వెళుతున్న లారీ ఢీ కొట్టింది. దీంతో సాంబిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ పరారయ్యాడు. తుళ్ళూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

మున్సిపల్ ఉద్యోగిని తొలగించాం

- ఉద్యోగిని రూ.2 లక్షలు డబ్బులు వాడుకున్న మాట వాస్తవమే
- నిరసనలు, వ్యక్తిగత దూషణలతో కొనసాగిన మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : వాదనలు, ప్రతివాదనలు, వ్యక్తిగత దూషణలు, మున్సిపల్ ఉద్యోగి అవినీతి, టీడీపీ సభ్యుల నిరసనల మధ్య గురువారం మున్సిపల్ సమావేశం కొనసాగింది. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత సమావేశం ప్రారంభమైంది. సమావేశం ప్రారంభమై ఎజెండా చదవడం ప్రారంభించగానే టీడీపీ సభ్యురాలు కొత్త కుమారి లేచి ఎజెండాల చదవడమే కాదు. ఎజెండాలోని అంశాలపై చర్చ జరగాలని, ఎజెండా చదివి సమావేశం ముగిసిందని వెళుతున్నారని ఆరోపించారు. ఈ అంశంపై మున్సిపల్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కోట్యానాయక్, సాగర్ బాబు, కరిముల్లా తీవ్ర అభ్యంతం వ్యక్తం చేశారు. ఎజెండాలోని ముఖ్యాంశాలను నోట్ చేసుకొని చదవడం పూర్తి అయిన వెంటనే చర్చించాలని సూచించారు. ఇదే అంశంపై వైఎస్సార్‌సీపీ సభ్యులు కలగ జేసుకోవడం ఎందుకని, మీకేంపని అంటూ టీడీపీ సభ్యుడు గంగా శ్రీనివాసరావు ప్రశ్నించటంతో వివాదం మొదలైంది. ఈ క్రమంలో గంగా శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వర్లు వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. వైఎస్సార్‌సీపీ సభ్యులు జోక్యం చేసుకోవటాన్ని నిరసిస్తూ టీడీపీ సభ్యులు చైర్మన్ పోడియం ఎదుట నిరసనకు దిగారు. చైర్మన్ సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం వైఎస్సార్‌సీపీ సభ్యురాలు మాధవిరెడ్డి మాట్లాడుతున్న సమయంలో కొంతమంది వ్యక్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ బయట వ్యక్తులు మున్సిపల్ సమావేశంలో ఎలా ఉంటారని ప్రశ్నించి, సభ నుంచి బయటకు వెళ్లటానికి ప్రయత్నించింది.

ఉద్యోగిని అవినీతికి పాల్పడ్డారు...

మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని అవినీతికి పాల్పడిందని చైర్మన్ రఫాని స్పష్టం చేశారు. టీడీపీ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. నిజాలను, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతోనే వివరాలు వెల్లడిస్తున్నట్లు తెలిపారు. ఇదే విషయంపై మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు సమాధానం ఇస్తూ రెవెన్యూ విభాగంలో క్యాషియర్‌గా పనిచేసే మహిళా ఉద్యోగి అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆమెను విధుల నుంచి తొలగించామని, అవినీతికి పాల్పడ్డ రూ.2.62 లక్షల నగదును రికవరీ చేసినట్లు తెలిపారు. టీడీపీ కౌన్సిలర్ కొత్త కుమారి మెప్మా విభాగంలో పీఆర్‌పీలు డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రతి పనికి ఒక రేటు లెక్కన వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

నాయకుడి స్థాయి నుంచి ప్రజాకర్షక నేతగా ఎదిగిన నాయకుడు లోకేష్

విశాలాంధ్ర-పెదకూరపాడు : యువగళం వినిపిస్తూ... వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అవినీతి అరాచకాలపై అవిశ్రాంతంగా పోరాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారికి నేనున్నానంటూ భరోసాను కల్పిస్తూ ఒక నాయకుడు స్థాయి నుంచి ప్రజాకర్షక నేతగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎదిగారని.. ఒక నమ్మకమైన నేతగా ప్రజల మనసులు గెలుచుకున్నారని...జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకుని కీలక మైలురాయిని దాటిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు, పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండల పార్టీ కార్యాలయంలో గురువారం కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, మిలటరీ మౌలాలి, మద్దినేని సత్యం, గంగినేని లీలావతి, ముంతాజ్, మక్కెన సాగర్, జాగర్లమూడి రఘు, వెల్లలచెరువు సురేష్, గంగినేని చిన్న, గల్లా శివ నాగరాజు, సరిపూడి శివకృష్ణ, పమిడాల వెంకట్రావు, మొహిద్దీన్ బచ్చా, తాళ్లూరి రత్నబాబు, నందిగామ రమేష్, కనకపుడి మరియదాసు, గుడిపూడి శ్రీను, దాసరి రాంబాబు, బత్తుల రమేష్, వేల్పూరి హనుమయ్య, సూదిరెడ్డి నరసింహారావు ఉన్నారు.

రాష్ట్రంలో దోపిడీ పాలన సాగుతోంది
- మాజీ మంత్రి కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రాష్ట్రంలో దోపిడీ పాలన జరుగుతున్నదని మాజీ మంత్రి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ భూ కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా చేసుకోవటం కోసం ప్రభుత్వం రిజిస్టర్ పద్ధతిని ఆన్‌లైన్ చేసిందని విమర్శించారు. స్టాంప్ రైటర్‌లు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. స్థానిక మంత్రి అంబటి పోలీస్‌లను అడ్డంపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నదని విమర్శించారు. నియోజకవర్గంలో ప్రజలు భయం గుప్పెట్లో ఉన్నారని వైసీపీ చూసి కాదని పోలీస్‌లను అడ్డంపెట్టుకుని తప్పుడు కేసులు నమోదు చేస్తున్నందుకు అన్నారు. సత్తెనపల్లి డీఎస్పీ పూర్తిగా అంబటి గుమస్తాగా పనిచేస్తున్నారని విమర్శించారు. తొండపిలో పార్టీ కండువా వేసుకొకపోతే ఆలయ నిర్మాణానికి అవసరమైన ఒక్క ఇటుక రానీయమని పోలీస్‌లతో హెచ్చరిక చేస్తున్నారని ఇటువంటి పద్ధతి మంచిది కాదని పోలీస్‌లు ఆలోచించుకోవాలని కోరారు. అంబటికి ఇప్పటికే ఓటమి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రంలో కరువు తాండవి స్తుంటే రైతులను పట్టించుకున్న వారేలేరన్నారు. వ్యవసాయ మంత్రి ఇప్పటికైనా సమీక్షించి కరువు మండలాలు ప్రకటించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగళగిరిలో సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర సాహస యాత్రగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గ సమన్వయ కర్త నందం అబద్దయ్య ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి నియోజక వర్గంలో పెద్దఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. మంగళగిరి మండలం నవులూరు గ్రామం నుంచి యర్రబాలెం రామాలయం సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. నవులూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, తీన్మార్ దరువుల మధ్య పాదయాత్ర కొనసాగింది. మిగిలిన పాదయాత్ర కూడా విజయవంతంగా కొనసాగాలని యర్రబాలెం శ్రీ భద్రావతి సమేత భావ ఋషి ఆలయం, రామాలయంలో పూజలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలుగు మహిళలు నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రకు పోలీసులు, ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినప్పటికీ వాటిన్నంటినీ అధిగమిస్తూ నారా లోకేష్ ముందుకు సాగినట్లు తెలిపారు. 200 రోజులుగా సాగుతున్న యువగళం పాదయాత్ర 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2710 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంఘీభావ పాదయాత్రలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర

విశాలాంధ్ర-అచ్చంపేట : తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేస్తున్న యువగళం పాదయాత్ర 200 రోజులు దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా సంఘీ భావంగా పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి సంఘీభావ పాదయాత్ర ఆంజనేయస్వామి విగ్రహం వరకు చేశారు. సెంటర్లో ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

కేర్ వెల్ సేవలకు విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారి కోసం కేర్ వెల్ హాస్పిటల్స్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని గ్యాస్ట్రో అండ్ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నాగూర్ భాష తెలిపారు. స్థానిక గుంటూరువారితోట 7వ లైనులో ఉన్న కేర్ వెల్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్య శిబిరం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన 65 మంది పేషంట్లకు రూ.10వేలు విలువ చేసే ఫైబ్రోస్కాన్ ద్వారా వారికి వ్యాధి నిర్ధారణ చేసి మందులు అందజేశారు. మరికొద్ది రోజుల్లో మరో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్.గౌస్ బాష తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి సంబంధించి ఏదైనా సమాచారం కావాలనుకుంటే 83417 13713, 9854757999నెంబర్లను సంప్రదించాలని గౌస్ బాష పేర్కొన్నారు.

మంగళగిరిలో సీపీఎం సమరభేరి

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమరభేరి ప్రచార కార్యక్రమం గురువారం రత్నాలచెరువులోని సింహాద్రి శివారెడ్డి భవనం వద్ద ప్రారంభమైంది. అక్కడ నుంచి రత్నాలచెరువు, పాత మంగళగిరి, టిప్పర్ల బజార్, భార్గవ్ పేట తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చేంగయ్య పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.5 వేలు సాయం అందజేత

విశాలాంధ్ర-అమరావతి : మునుగోడు టీడీపీ బూత్ కన్వీనర్ బంకా కోటేశ్వరరావు తమ్ముడు కుమార్తె అనారోగ్యంతో గురువారం మరణించినది. అది తెలుసు కున్న డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మట్టి ఖర్చులు కింద రూ.5 వేలు ఆర్థిక సహాయం అమరావతి మండలం టీడీపీ నాయకులు కన్యాధర వసంతరావు, భవిరిశెట్టి వెంకటేశ్వరరావు, ఎస్కే బాబు, కంభంపాటి ప్రసాదరావు, స్థానిక నాయకులు అందించారు.

నూతన విధానంతో దస్తావేజు లేఖర్ల జీవనభృతికి ఆటంకం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : దస్తావేజులను రిజిస్టర్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నూతన విధానంతో దస్తావేజు లేఖర్ల జీవనభృతికి ఆటంకం ఏర్పడడమే కాకుండా ప్రజలకు రిజిస్ట్రేషన్‌లో అవాంతరాలు ఏర్పడతాయని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ చెప్పారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ ద్వారా దస్తావేజులను రిజిస్టర్ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్లు గురువారం పెన్‌డౌన్ ప్రకటించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగ్గర దస్తావేజు లేఖర్లు, సహాయకులు, స్టాంపు వెండర్ల నిరసన కార్యక్రమానికి అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగబైరు రామసుబ్బాయమ్మ మాట్లాడుతూ కక్షిదారులే నేరుగా దస్తావేజులు రాసుకునే ప్రక్రియ సరికాదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 రద్దు చేసి పాతపద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రైమ్ 2.0 రిజిస్ట్రేషన్ విధానంతో దస్తావేజుల లేఖర్లు, స్టాంప్ వెండర్ల వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. కక్షిదారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. మద్దతు పలికిన వారిలో సీపీఐ నాయకులు పేలూరి రామారావు, నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం.రాధాకృష్ణ, సీపీఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, జనక్రాంతి పార్టీ నాయకులు గౌస్, సీమాంధ్ర సాధన సమితి నాయకులు షేక్ అల్లాబక్షు పాల్గొన్నారు.

ఆక్రమణలో ఉన్న భూమి ప్రభుత్వం స్వాధీనం

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల రెవిన్యూ సర్వేనెంబర్ 150లో య.20.76 సెంట్లు అభినేటి కుంట భూమినీ ఆక్రమణలో ఉన్న వాళ్ళని తొలగించి గురువారం గ్రామానికి ఉపయోగపడే విధంగా చెరువును ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగినది. నూజెండ్ల మండలం సర్వేరు చండీ రాణి వారి సిబ్బంది సర్వే చేసి చుట్టూ హద్దురాళ్ళను ఫిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండలం వైయస్సార్సీపీ కన్వీనర్ నక్కానాగిరెడ్డి, గొల్లపాలెం ఎంపీటీసీ జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉప్పలపాడు సర్పంచి కట్టెంపూడి ఆదిలక్ష్మి,ఎంపీటీసీ ధూపాటి వెంకటమ్మ, గ్రామ నాయకులు పార్టీ అధ్యక్షులు ముఖముల రామకృష్ణారెడ్డి సచివాలయం కన్వీనర్ జీనేపల్లి నాగరాజు సీనియర్ నాయకులు సింగం శ్రీనివాస్ రెడ్డి మొక్క మల్ల కొండారెడ్డి గొంగటి శ్రీనివాస్ రెడ్డి సంఘం లింగారెడ్డి లక్కిరెడ్డి వెంకటరెడ్డి ఈపినగండ్ల లింగయ్య మొక్క మల్ల శ్రీనివాస్ రెడ్డి లక్కిరెడ్డి కోటిరెడ్డి పాల్గొన్నారు.

బాలికలకు స్పర్శపై అవగాహన

విశాలాంధ్ర - తెనాలి : 18 సంవత్సరాల లోపు బాలికలు స్పర్శపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది ప్రత్యేష అన్నారు. స్థానిక కొత్తపేటలోని డి.ఇందిర బాలికల పాఠశాలలో బాలికల కోసం అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో కిశోర బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, యుక్త వయస్సులో ఉన్న పిల్లలు తీసుకోవలసిన పలు జాగ్రత్తల గురించి వారికి అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలలోపు కిశోర బాలికలు దేశభక్తి గలిగి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని బాలికలకు తెలియజేశారు.

'అరసం' జాతీయ అధ్యక్షులుగా 'పెనుగొండ' ఎన్నిక గర్వకారణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభ్యుదయ రచయితల సంఘానికి పెనుగొండ లక్ష్మీనారాయణ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికకావటం రాష్ట్ర సాహితీలోకానికే గర్వకారణమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కొనియాడారు. అభ్యుదయ రచయితల సంఘంలో 1973 నుంచి సాధారణ కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి నేడు ఆ సంస్థకు జాతీయ అధ్యక్షునిగా ఎన్నిక కావటం గొప్ప విషయమని ప్రసంశించారు. ఇటీవల జబల్‌పూర్‌లో జరిగిన భారత అభ్యుదయ రచయితల సంఘం 18వ జాతీయ మహాసభల్లో పెనుగొండ లక్ష్మీనారాయణను సంఘం జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో అరసం ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కథా, నాటక రచయిత వల్లూరు శివప్రసాద్ అధ్యక్షతన పెనుగొండ లక్ష్మీనారాయణకు అభినందన సభ జరిగింది. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ స్వయంకృషితో, సాధనతో, నిరంతర అధ్యయనంతో ఒక సాహిత్య మేరువుగా ఎదిగిన పెనుగొండ నేడు దేశం ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులపై రచయితలను, కవులను చైతన్యవంతులను చేయాలన్నారు. డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా అరసమే తానుగాతానే అరసంగా జీవించిన పెనుగొండ గుంటూరు ప్రగతిశీల, సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాడన్నారు. మరో ఆలోచన, వ్యాపకం లేకుండా నిత్యం, సాహిత్య చింతనతో జీవిస్తున్నారని కొనియాడారు. పెనుగొండ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ దేశం నేడు ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొంటుందని, ఈ నేపథ్యంలో ప్రజలను చైతన్య పరచి అప్రమత్తం చేయాల్సిన బాధ్యత రచయి తలు, కళాకారులపై ఉందన్నారు. ప్రముఖ సాహితీ వేత్తలు ప్రేమ్‌చంద్, ముల్కరాజ్ ఆనంద్, సజ్జాద్ జహీర్ మహామహులు నిర్వర్తించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా కొనసాగి స్తానన్నారు. సీపీఐ నాయకులు డాక్టర్ కె.నారా యణ, డాక్టర్ పర్చూరి రాజారాం, గూడవల్లి నాగేశ్వరరావు, కొండెపూడి శ్రీనివాసరావు తదితర మహానుభావుల సహాయ సహకారాలతో తాను ఈ స్థాయికి రావటానికి తోడ్పడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర మాజీ జీఎం గూడవల్లి నాగేశ్వరరావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, విరసం నేత రుక్మిణి, ప్రోగ్రెసీవ్ ఫోరం నాయకులు హను మంతరెడ్డి, గుంటూరు రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ఎస్ఎం సుభాని, సీహెచ్ సుశీల తదితరులు ఉన్నారు.

ఇన్ ఏషియా 2023 అవార్డు దక్కించుకున్న శేషగిరిరావు

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గానికి చెందిన అమరావతి వాసి వట్టిగుంట శేషగిరిరావుకు ఏబీఈఏఎం కన్సల్టింగ్ సంస్థలో డైరెక్టర్‌గా పనిచేస్తూ ఇన్ ఏషియా 2023 అవార్డు దక్కించుకోవడంతో శేషగిరిరావుకు పలువురు అభినందనలు తెలిపారు. ఆసియా ఖండంలోనే మొదటి పది మందిలో ఒకరిగా చోటుదక్కించుకున్న శేషగిరిరావు ధరణికోట గ్రామానికి చెందిన వ్యక్తి అని, ఆయన బాల్యం నుంచే మంచి ప్రతిభ కనబరిచి, కష్టపడి అంచలంచలుగా ఎదిగి సింగపూర్‌లోని ఏబీఎన్ కన్సల్టింగ్ సంస్థలో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారని ఆయన అభిమానులు తెలిపారు. వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాలకు గుడులు, బడులకు సహాయం చేస్తూ మనసున్న మారాజుగా ఎదిగారని స్థానిక ప్రజలు తెలిపారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న సీఎం

విశాలాంధ్ర-ఈపూరు : చెదరని చిరునవ్వే ఆయుధంగా, పోరాడే గుణమే బలంగా, మహానేత వైఎస్సార్ ఆశయాలే వారసత్వంగా, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి నడిపిస్తున్నారని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళ, బొమ్మరాజుపల్లి, ఈపూరు గ్రామాలలో పలు నూతన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, హెల్త్ కమ్యూనిటీ సెంటర్ల భవనాలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రమైన ఈపూరులో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఎంపీడీవో కార్యాలయాన్ని ఎంపీపీ ఈదర రాధికతో కలిసి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అతని అనుచరులు అడ్డగోలుగా దోచుకున్నారని, ఏ రోజు ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారంలో ఉండి మేలు ఎవరు చేశారో మోసం ఎవరు చేశారో ప్రతిఒక్కరూ ఆలోచించుకోవాలన్నారు. సొంత గ్రామానికి రోడ్డు కూడా వేయలేని జీవీ ఆంజనేయులు నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు మాటలు తప్ప చేతల్లో అభివృద్ధిని చూపించలేదన్నారు. టీడీపీ నాయకులు రేపు అధికారం ఇస్తేనే మంచి చేస్తామని చెప్పడం చాలా విడ్డురంగా ఉందన్నారు. చంద్రబాబు చేసిన మంచి పనుల్లో చెప్పుకోదగ్గ పథకమేదైనా ఉందా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఆయన దోపిడీ ముఠాలకే లాభం చేకూరేలా అమలు చేశారని ఆరోపించారు. చంద్రబాబు వాగ్దానాలు, అమలు తీరును పరిశీలిస్తే ఆయన రాజకీయాల్లో మాట్లాడిన ఏ ఒక్క మాటను నిలబెట్టుకోలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదవాళ్లు.. ఇప్పుడు అధికారంలో లేనప్పుడు గుర్తుకు వచ్చారా? అని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక, తనను ప్రజలు నిలదీస్తారనే భయంతో తమ పార్టీ వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోను తొలగించుకున్న నీచమైన చరిత్ర చంద్రబాబుదని ఆరోపించారు. అబద్ధాలు చెప్పడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. అబద్ధాలను నిజాలుగా నమ్మించాలానే బాబు ఆతృత ఆయన కుసంస్కారానికి నిదర్శమని ధ్వజమెత్తారు. అందలం ఎక్కించిన వారిని ఎగిరి తన్నడం చంద్రబాబుకు బాగా అలవాటన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన సచివాలయాల ఏర్పాటుతో పల్లెలు సమగ్రాభివృద్ధి చెందుతున్నాయని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని సచివాలయాలు ఉద్యోగులు, వలంటీర్ల ఏర్పాటుతో పేదలకు ప్రభుత్వ సేవలు సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు నేరుగా అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు : నరసరావుపేట

ఐ.పి.నెం.53/2023

బిట్వీన్:

బుర్రి ఏడుకొండలు - పిటిషనర్

ఎదిరి

1. భట్టు శ్రీను, 2. భట్టు బాలకృష్ణ
3. అంకాల శ్రీను, 4. కోర్ని శ్రీనివాసరెడ్డి
5. యన్నాబత్తిన యల్లమంద,
6. మేడం రమణయ్య, 7. కైపు సుబ్బారావు,
8. యిర్రిబోయిన శ్రీను, 9. మోటు కొండయ్య
10. పెన్నెబోయిన శ్రీను, 11. బుర్రి వెంకట సుబ్బయ్య 12. మోటు సుబ్బారావు,
13. మోటు రమేష్, 14. భట్టు గురవయ్య,
15. వల్లమాల బసవయ్య - రెస్పాండెంట్స్

పై నెంబరు ఐపి దావాలోని పిటిషనరుపై రెస్పాండెంట్ల వద్ద నుండి తీసుకొన్న బాకీ డబ్బులు చెల్లించలేని పరిస్థితులలో వుండి పై నెంబరు ఐపి దావా రెస్పాండెంట్లపైన దాఖలు చేసియున్నాడు. యిందలి రెస్పాండెంట్లు గాక పిటీషనరు యింకా ఎవరికైనా బాకీ వున్న యెడల పై కోర్టువారి యెదుట ఈ పేపరు నోటీసు ద్వారా **ది.14-09-2023వ తేదిన ఉదయం గ.10-30 లకు** హాజరు కాబడి వారికిగల ఆక్షేపణములు తెలుపుకోవలెను. లేని యెడల కోర్టువారు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా :- ది.14-09-2023

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

యలవర్తి శ్రీనివాసరావు, న్యాయవాది
ఇండియన్ బ్యాంక్ వెనుక, కొత్తపేట,
వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
సెల్ నెం. 9440835056.

స్థలం:- వినుకొండ
తేది. 31-08-2023.

రాష్ట్రంలో లోకేష్ 'యువగళం'కు అపూర్వ స్పందన

- వేగేశన నరేంద్రవర్మ
- బాపట్లలో సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీ అరాచక పాలన అంతమొందించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ గారు చేపట్టిన యువగళం పాదయాత్ర జన ప్రభంజనంతో 200 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో బాపట్లలో టీడీపీ నేతలు గురువారం పట్టణంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వం లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన కసి, మొండి పట్టుదలతో వాటన్నింటినీ దాటుకుని పాదయాత్ర కొనసాగి స్తున్నారన్నారు. యువగళం పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన చూసి వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు మొదలైందన్నారు. లోకేష్ అడుగుపెట్టిన ప్రతి నియోజకవర్గంలో కూడా ప్రజలు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి ఎంత అలస్యమైన కూడా వేచిచూసి లోకేశ్ మద్దతు తెలియజేయడం చూస్తుంటే వారికి ప్రభుత్వం మీద ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు మంగళహారతులు పడుతూ లోకేష్‌ స్వాగతం పలకడం పార్టీ మీద వారి ప్రేమాభిమానాలకు నిదర్శనమన్నారు. ప్రజల ఆశీస్సులు, ఆ భగవంతుని దీవెనలతో యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని, లోకేష్ అనుకున్న లక్ష్యం నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నట్లు నరేంద్ర వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తురక వీరస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్, పట్టణ, మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తెలుగు యువత నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, తెలుగు మహిళ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైకాపా అసమర్థ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ సాగనంపేందుకు తెలుగు దేశం పార్టీకి రానున్న ఎన్నికల్లో అధికారం అప్పగించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర రెండు వందల రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా సంఘీభావ పాదయాత్రను చేపట్టారు. స్థానిక ఐఎల్‌టీడీ కంపెనీ నుంచి చీరాల గడియార స్తంభం కూడలి వరకు పాదయాత్ర నిర్వహించారు. అడుగడుగునా తెదేపా కార్యకర్తలు, మహి ళలు, తదితరులు పెద్ద యెత్తున పాల్గొని బ్రహ్మ రథం పట్టారు. కొండయ్య మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మినీ మ్యాని ఫెస్టోలో ప్రకటించిన పథకాలతో ప్రజలకు, మహా శక్తితో మహిళలకు తమ భవిష్యత్తుకు భరోసా తెదేపా ఇస్తున్నదన్న నమ్మకం కలిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ బంగారు భవిష్యత్తు తెదేపా తోనే అనే నమ్మకంతో ఉన్నారన్నారు.

మున్సిపల్ హైస్కూల్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని మునిసిపల్ హైస్కూల్ ఎన్‌సీసీ బాలుర విభాగం ఎన్‌సీసీ బాలికలచే రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ నారాయణ బట్టు రాఖీలు కట్టించి విద్యార్థులతో ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా నారాయణబట్టు మాట్లాడుతూ సమాజ సేవలో రెడ్‌క్రాస్ సంస్థ సేవలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. రెడ్‌క్రాస్ ఉద్యమం, జూనియర్ రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదుపై విద్యార్థులం దరికీ అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ ర్యాంకు హోల్డర్‌లకు నారాయణ భట్టు అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపీ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఎన్‌సీసీ కెప్టెన్ కత్తి శ్రీ నివాసరావు, జె.శాంత కుమారి, సిహెచ్.సుభాషిణి, జె.వాణి, కె ప్రశాంతి, టి.స్వాతి, ఎ.భవ్య తదితరులు పాల్గొన్నారు.

నేరనియంత్రణలో సీసీ కెమేరాల పాత్ర కీలకం

విశాలాంధ్ర - బాపట్ల : నేర నియంత్రణకు సీసీ కెమెరాలు పాత్ర అతికీలకమని దోషులను గుర్తించటంలో ఎంతో దోహదపడతాయని, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం ఎస్పీ రేపల్లె పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ గ్రామవార్డు సచివాలయ మహిళ పోలీసులు, పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు చేస్తున్న విధులు గురించి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, రౌడీలు సస్పెక్ట్ లు, పాత నేరస్తులు ఎవరు ఉన్నారు, వారి కదలికలు గురించిన వివరాలను, స్థల వివాదాలు, కుటుంబ తగాదాలు, వర్గ విభేదాలు గురించిన సమాచారాన్ని, గతంలో ఎటువంటి నేరాలు ముద్దాయిలు ఎవరు బాధితులు ఎవరు వారి ప్రస్తుత జీవన విధానం వంటి విషయాల గురించి విపులంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ సచివాలయ మహిళా పోలీసులు అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. వార్డు పరిధిలోని సమాచారం ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అందజేయాలన్నారు. కుటుంబ తగాదాలు ఆస్తి వివాదాలు చూడడానికి చిన్న సమస్యలుగా అనిపిస్తాయని, కానీ వాటి వలనే ఎక్కువ శాతం నేరాలు జరుగుతున్నాయని గుర్తించాలన్నారు. వాటిని తొలిదశలోనే గుర్తించి తగిన ముందస్తు చర్యలు తీసుకుంటే నేరాలను నియంత్రించవచ్చునన్నారు.

విచారణ చేయకుండా ఓటర్ల పేర్లు తొలగించొద్దు

- కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఓటర్ల జాబితా నుంచి మృతుల పేర్లు, ఇతర కారణాలతో విచారణ చేయకుండా తొలగించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజితా బాషా తెలిపారు. అమర్తలూరు మండలం గోవాడ గ్రామం, కర్లపాలెం మండలంలోని బుద్దాం గ్రామాలలో జిల్లా కలెక్టరు గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మృతులు, శాశ్వత వలస, ఇతర కారణాలతో ఓటర్లను తొలగించే సమయంలో అధికారులు తప్పనిసరిగా పునఃపరిశీలన చేయాలని ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మృతిచెందిన వారు, శాశ్వత వలసలు వెళ్లిన వారు, ఒకే పేరు రెండు ప్రాంతాల్లో ప్రచురితమైన వారి గృహాలకు వెళ్లి ఆయన స్వయంగా విచారించారు. ఆగ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి 11 గృహాలకు వెళ్లారు. సంబంధిత కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. మృతిచెందిన వారి మరణ ధృవీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించారు. శాశ్వతంగా వలస వెళ్లిన వారు ఆగ్రామాలను ఎప్పుడు విడిచి వెళ్లారు, ఎంత కాలం నుంచి ఇక్కడ నివాసం ఉండటం లేదోనని క్షేత్రస్థాయిలో కుటుంబ సభ్యులను, గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బసవ పున్నయ్య శాశ్వతంగా వలస వెళ్లడంపై ఆరా తీశారు. కొండవీటి వెంకాయమ్మ, మోపిదేవి శివనాం చారయ్య, మోపిదేవి విమలమ్మలు మృతిచెందడంపై సంబంధిత ధృవీకరణ పత్రాలను పరిశీలించిన తదుపరి ఆయా కుటుంబసభ్యులతో మాట్లాడారు. నూతకి రమేష్, రాజేష్ లు ఉపాధినిమిత్తం హైదరాబాదుకు శాశ్వతంగా వలస వెళ్లడంపై వారి తండ్రిని విచారించారు. అలాగే కర్లపాలెంలోని పి.ఛాయమ్మ, కుమ్మారి రామారత్నం, రమేష్, జాని మృతిచెందడంపై సంబంధిత కుటుంబ సభ్యులను విచారించారు. అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా చెప్పారు. కర్లపాలెం మండలం బుద్దాం గ్రామంలోని కోడ్ నెం-93 అంగన్ వాడి కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు కేంద్రాలను మిళితం చేసినప్పటికి ఐదుగురు పిల్లలే ఉండడం ఏమిటని అంగన్ వాడి ఆయాను నిలదీశారు. తక్షణమే విచారించి నివేదిక పంపాలని ఆర్.డి.ఓను ఆదేశించారు. ఆయన వెంట గుంటూరు జెడ్.పి సి.ఇ.ఓ జి.మోహన్ రావు, బాపట్ల ఆర్.డి.ఓ జి. రవీంధర్ ఉన్నారు.

ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులో ఒకరి అరెస్టు

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- డీఎస్పీ ప్రసాదరావు

విశాలాంధ్ర - చీరాల : ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితుడిని గురువారం ఒకటవ పట్టణ సిఐ మల్లికార్జునరావు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు నెల 24వ తేదీన చీరాల చర్చి కాంపౌండ్‌కు చెందిన బెజ్జం క్రాంతి కుమార్ అనే యువకుడిపై పట్టణంలోని వైకుంఠపురం స్వర్ణ గేటు రోడ్డులో నివాసం ఉంటున్న రమణ కుమారుడు పూనాడ మణికంఠ రెడ్డి అనే వ్యక్తి స్వర్ణ గేటు వద్ద సెల్‌ఫోన్‌లో వీడియోకాల్ మాట్లాడుతున్న క్రాంతికుమార్‌పై తనను ఎందుకు వీడియో తీస్తున్నావు అంటూ గొడవపడి అకారణంగా కులం పేరుతో దూషిస్తూ విచక్షణా రహితంగా దాడి చేసినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై అరుణ జ్యోతి, డిఎస్పీ ఎస్ ప్రసాదరావు ఆదేశాల మేరకు ఈనెల 25న అట్రాసిటీ కేసు నమోదు చేశారు. డిఎస్పీ ప్రసాద రావు మాట్లాడుతూ బాధితుడు పిర్యాదు మేరకు పూర్తి విచారణ చేపట్టి కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న మణికంఠ అనే వ్యక్తిని గురువారం కొట్లబజారులోని లక్ష్మీ నాని బాదం మిల్క్ సెంటర్ వద్ద తమ సిబ్బంది అరెస్టు చేశారన్నారు. నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ 326ఐపీసి, 323, 324, 506 రెడ్ విత్ 34ఐపీసి సెక్షన్ ల క్రింద అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ కేసులో మరో మైనర్‌పై కూడ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు.

- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

గంజాయి వంటి పలు మాదకద్రవ్యాల మత్తులో యువత గొడవలు దిగుతూ నేరాలకు పాల్పడుతూ బంగారు జీవితాన్ని పాడు చేసుకుంటూన్నారని అలాంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని డిఎస్పి ప్రసాదరావు అన్నారు. మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నట్లు ఎలాంటి సమాచారం అందిన వెంటనే తమ దృష్టికి తీసుకువచ్చి వాటిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

మొక్కుబడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ అధ్యక్షతన స్థానిక మున్సిపల్ సమావేశపు హాలులో గురువారం కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి అభివృద్ధి పనుల విషయంలో తమ అభిప్రాయాలు తీసుకోకుండా అజెండా తయారు చేయడంపై కినుక వహించిన అధికారపార్టీ కౌన్సిలర్‌లు సమావేశానికి నిర్ణీత సమయానికి హాజరుకాకపోవడంతో సమావేశాన్ని ఏవిధంగా జరపాలా అని అధికారులు కొంతసేపు మల్లగుల్లాలు పడ్డారు. చివరికి గంట అలస్యంగా అధికారపార్టీ కౌన్సిలర్‌లు సమావేశానికి హాజరయ్యారు. అజెండాలోని అంశాలను కౌన్సిల్ ఆమోదం కొరకు చదవడం ప్రారభించగా మా అభిప్రాయాలు తెలుసుకోకుండా అజెండా తయారు చేశారు. కాబట్టి చదవడం ఎందుకని చెప్పి అధికారపార్టీ కౌన్సిలర్‌లు సమావేశం నుండి వాకౌట్ చేశారు.

భవిష్యత్తు గ్యారెంటీ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలుగుదేశంపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కామేపల్లి కళ్యాణమండపం నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహణపై పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడతూ సెప్టెంబరు 1నుంచి 45 రోజుల పాటు జరిగే బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీని విజయవంతం చేయాలన్నారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ,మహాశక్తి కార్యక్రమాలను నేతలు సమిష్ట కృషితో విజయవంతం చేయడం జరిగిందని, అలాగే బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కూడా విజయ వంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైకాపా నేతలు రాష్ట్రంలోని సహజవనరులతో పాటు తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలగింపే లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారని గ్రామాలలో బూత్ ఇంచార్జులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే పీహెచ్‌డీ

విశాలాంధ్ర - చీరాల : చదువుకు బాధ్యతలతో సంబంధం లేదని చదువుకోవాలనే జిజ్ఞాస ఉంటే ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే పిహెచ్‌డి పట్టా సాధించవచ్చని రామవత్ శ్రీను నాయక్ అన్నారు. చీరాల మునిసిపల్ కార్యాలయంలో వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ గ్రేడ్-2 గా విధులు నిర్వహిస్తున్న రమావత్ శ్రీను నాయక్‌కి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు పీహెచ్‌డీ పట్టా ప్రధానం చేశారు. డాక్టర్ చింతపల్లి సత్యనారాయణ(విశ్రాంత ఆచార్యులుపర్యవేక్షణలో) తెలుగు,ప్రాచ్యభాషా విభాగంలో ఎంఏ తెలుగులో గంధం యాజ్ఞవల్క్య శర్మ జీవితం-సాహిత్యంలో పరిశోధన చేసినందుకు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా ప్రత్యేకంగా అభినందించారు.

రెండవ రోజు దస్తావేజు లేఖకుల నిరసన

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశ పెడుతున్న కార్డ్ ప్రైమ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ చీరాలలో ఉన్న దస్తావేజు లేఖకులు నిరసన చేపట్టిన నిరసన రెండవ రోజు కొనసాగించారు. రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి, నల్ల రిబ్బన్లు ధరించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేశారు. మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఈ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని,కార్డ్ ప్రైమ్ విధానం వలన ఉపాధి కోల్పోయి వీధిన పడతామని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్న,నేడు చేస్తున్న తమ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం కార్డ్ ప్రైమ్ విధానాన్ని వెనుకకు తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం జగదీష్ కుమార్,సవనం విజయ భాస్కర్ రెడ్డి,నాదెండ్ల శ్రీనివాసరావు, గుండపు వెంకట జగదీష్, ఉప్పలపాటి హేమసుందరరావు, షేక్ రవి,యాంద్రాపటి కరణ్ బాబు ,షేక్ హబీబ్ బాషా,శివకుమార్, గుడిమెట్ల శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పలు కార్యక్రమాలలో గురువారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. కె.రాజుపాలెం గ్రామంలో జాస్తి వెంకటప్పయ్య కుమారుడు వివాహం ఇటీవల జరుగగా వారి నివాసానికి వెళ్లి నవ దంపతులు రాజేష్,లక్ష్మీ తిరుపతమ్మలకు ఆశీస్సులు తెలియజేశారు. అనంతరం ఏలూరి సురేష్ నూతన గృహప్రవేశ వేడుకకు హాజరయ్యారు. అదే గ్రామానికి చెందిన నల్లపునేని హరిబాబు తనయుడు రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగాలు పొందిన యువతకు సువర్ణ అవకాశమని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సంస్థ ద్వారా జాబ్‌మేళా జరిగింది. తమ్మాజీరావు మాట్లాడుతూ జాబ్ మేళాకు 342 మంది హజరుకాగా 85 మంది ఉద్యోగాలు పొందారని పొందారని తెలిపారు. జాబ్ మేళాకు 11 కంపెనీలు హాజరు అయ్యారని, ఉద్యోగాలు పొందిన వారికి రూ.10 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు. జాబ్‌మేళాలో ప్లేస్‌మెంట్ అధికారి నాగవెంకట్, ప్రొఫెషనల్ హారిక, సౌగంది, మల్లేశ్వరి, ప్రిన్సిపాల్ చింపారెడ్డి, సిహెచ్ రవికిరణ్, ఎడీఎస్‌డీఈ సిబ్బంది ఉన్నారు.

నూతన వస్త్ర బహూకరణ వేడుకలలో చైతన్య

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొమ్మినేనివారి పాలెం గ్రామానికి చెందిన గోగినేని వెంకటరామాంజనేయులు కుమారుని నూతన వస్త్ర బహుకరణ వేడుకకు గురువారం శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి బాచిన కృష్ణచైతన్య పాల్గొని మోహిత్ తేజ (నాని) ఆశీర్వదించారు. ఈ వేడుకలలో బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మండల కన్వీనర్ చింతల పేరయ్య,కొమ్మినేని వారిపాలెం సొసైటీ అధ్యక్షులు దర్శి రామకృష్ణయ్య,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,పూరేటి వెంకటనారాయణ,టి.నరేష్,దివ్య రామాం జనేయులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ఆహా క్యాంటీన్‌ను ప్రారంభించిన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక జగనన్న మహిళా మార్ట్ నందు మెప్మా ఆధ్వర్యంలో స్వయం సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ చూపించుట కొరకు ఏర్పాటు చేసిన ఆహా క్యాంటిన్‌ను గురువారం శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, కమీషనర్ శ్రీనివాసులు, మెప్మా అధికారిణి ఫణికుమారి పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ వితరణ



విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని, మహిళా వాకింగ్ సభ్యురాలు సుభాషిణి వాకర్స్ కు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆమెకు నూతన వస్త్రాలు అందించి పసుపు, కుంకుమతో సత్కరించారు. అనంతరం సేవా కార్యక్రమాలలో భాగంగా చీరాల లోని కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి 25 కిలోల బియ్యం, నవాబ్ పేట లోని పాండురంగ అనాథ వృద్ధాశ్రమానికి 25 కిలోల బియ్యం అందించారు. వాకింగ్ ట్రాక్ ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, సుభాషిణి, శీరాం రమేష్, చింతా రమేష్, చారుగుళ్ళ ప్రసాద్, దేగల తిరుపతిరావు, చలపతి, ఉమా మహేశ్వరరావు, నారాయణమూర్తి, దరియా సాహెబ్, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : పట్టణంలోని పాపరాజుతోట శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. తొలుత బాబాకు పూజలు, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలు, కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. తదుపరి అమ్మవారికి మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. పూజాకార్యక్రమల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని గవినివారిపాలెం పంచాయతీ రైతు భరోసా కేంద్రం పరిధిలో ఎరువుల నిల్వలని చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి పరిశీలించారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు నాణ్యమైన ఎరువులను అందించడానికి ప్రతి ఆర్‌బికె లో ఎరువులను అందుబాటులోకి తెచ్చారన్నారు. రైతులకు రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు. డీఏపీ ఎరువు 50 కిలోల బస్తా ధర రూ. 1350 , 20-20-0-13, 50 కిలోల బస్తా ధర రూ.1108, 14-35-14 50 కిలోల బస్తా ధర రూ.1500 ఉన్నదన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ వినియోగించు కోవాలిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ బీకె అధికారిణి ఆదర్శ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-అద్దంకి : రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపం నందు జరిగిన కార్యక్రమంలో తెలుగు మహిళలు 15వ వార్డు కౌన్సిలర్ అంకం తేజశ్విని, పట్టణ తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి శ్రీదేవి, జె.పంగులూరు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గొట్టిపాటి వెంకట రత్నకుమారి తదితరులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ చేతికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.. ఎమ్మెల్యే వారిని ఆశీర్వదించారు.

సిబ్బంది ఆరోగ్య విషయం శ్రద్ధ వహించాలి

- ఎస్పీ వకుల్‌జిందాల్ - రేపల్లెలో ఉచిత స్పెషాలిటీ వైద్యశిబిరం

విశాలాంధ్ర - బాపట్ల : పోలీసు సిబ్బంది ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. రేపల్లె సబ్ డివిజన్ పరిదిలోని పోలీస్ సిబ్బందికి మణిపాల్ హాస్పిటల్ వైద్యుల బృందంచే రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఉచిత స్పెషాలిటి వైద్య శిబిరంను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగ్గా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అంటేనే పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని మానసికంగా, శారీరకంగా ఎక్కువ శ్రమ పడుతుంటామన్నారు. శిక్షణ సమయంలో పోలీస్ సిబ్బంది చాలా దృఢంగా ఆరోగ్యవంతంగా ఉంటారని విధుల్లోకి చేరి కొంతకాలం గడిచిన తర్వాత చాలా మందికి పని ఒత్తిడి వలన అనేక రకాలైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆరోగ్య సమస్యలను చెకప్ చేయించుకోవడానికి కూడా కొన్ని సందర్భాలలో అవకాశం ఉండదన్నారు. అందువలన పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి మణిపాల్ హాస్పిటల్ వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. పూర్తి ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే మనం విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామన్నారు. రాబోయే రోజులలో పోలీస్ సిబ్బంది అధికారుల కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్య పరీక్షలలో ఎవరికైనా ఏదైనా సమస్య నిర్ధారణ అయితే దానికి సంబంధించిన వైద్య చికిత్సలు కూడా అందించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో మణిపాల్ హాస్పిటల్‌కు చెందిన 18 మంది వైద్య బృందం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ వారి సహకారంతో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను జిల్లా ఎస్పీ పరిశీలించి, వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నారై డాక్టర్ దేవ భక్తుని రమాదేవి ఇచ్చిన విరాళంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రేపల్లె వారు కొనుగోలు చేసిన బ్లడ్ బ్యాంక్ రిఫ్రిజిరేటర్ ని జిల్లా ఎస్పీ ప్రారంభిస్తారు. ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ విభాగం, జనరల్ మెడిసిన్, ఎముకలు కీళ్ల వైద్య విభాగం , కంటి పరీక్షలు, దంత పరీక్షలు, అత్యంత విలువైన ఈసీజీ, ఇకో , ఎక్సరే, బోన్ డెన్సిటీ మీటర్ పరీక్షలు నిర్వహించి మందులు అందిచారు. ంపల్లె డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ ఎమ్.నజీర్ బేగ్, రేపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య, విజయవాడ మణిపాల్ హాస్పిటల్ డాక్టర్స్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

బాపట్ల మెడికల్ కళాశాల ఫైలాక్యాప్ పనులకు శ్రీకారం

- శరవేగంగా పూర్తిచేసేందుకు సన్నాహాలు
- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను శరవేగంగా త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు ఎమ్మెల్యే కోన రఘుపతి. తెలిపారు. బాపట్ల జమ్ములపాలెం రోడ్డులో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న కళాశాల భవన నిర్మాణ పనులలో భాగంగా 5వ బ్లాక్ ఫైలాక్యాప్ పనులను గురువారం ఎమ్మెల్యే కోన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ కళాశాల భవనానికి సంబంధించి ఇప్పటికే 4,6 బ్లాక్ ఫైలక్యాప్ పనులు పూర్తి చేయటం జరిగిందన్నారు. ఫైల్‌క్యాప్ మూడు రోజులు పాటు 24 గంటలు పనిచేసి పూర్తి చేయటం జరుగుతుందన్నారు. ఆసుపత్రికి సంబంధించి మొత్తం బ్లాక్లలో నిర్మాణం జరుగుతుందన్నారు. 2025-2026 సంవత్సరంలో ము-ల్యాబ్ మెడికల్ విద్యార్థులు వచ్చేవిధంగా పనులు జరుగుతున్నాయన్నారు. అప్పటికి దీనిని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. డిసెంబరు నెలలో గ్రౌండ్ ఫ్లోరెట్ వేస్తామని చెప్పారు. వసతిగృహాలు, కిచెన్, డైనింగ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించటంతో పాటు పట్టణ జనాభా మరో 20 వేలు పెరిగే అవకాశం ఉందన్నారు. చరిత్రలో బాపట్ల మెడికల్ కళాశాల నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో మెగా కనస్ట్రక్షన్స్ వైస్ ప్రెసిడెంట్ షిరిడి శ్రీనివాసరావు, సీనియర్ ఇంజనీర్ సాయికిషోర్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్, ఏపిఎమ్ఎస్ఐడిసి ఇఇ శ్రీధర్ ప్రసాదరావు, డీఈ భాగ్యరీ, బీఈ సతీష్, పట్టణ, మండల వైసీపీ అధ్యక పాలు కాగిత సుదీర్ బాబు, కోకి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, చేజర్ల నారాయణరెడ్డి, మత్యకారో రేషన్ డైరెక్టర్ కన్నా మామిడయ్య జోగి రాజా, చింతల రాజశేఖర్, వెంకట్రావు, గోపాళం రామస్వామి, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పద్మావతి
- జిల్లాలో 36.6 శాతం బాల్య వివాహాలు

విశాలాంధ్ర - వేటపాలెం : బాల్య వివాహాల నిర్మూలను కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జిల్లా మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమాదేవి అధ్యక్షతన బాల్య వివాహాలు నిర్మూలనపై మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ కుటుంబ సంక్షేమ శాఖ అధ్యయనం.5 ప్రకారం రాష్ట్రంలో బాల్య వివాహాలు సగటు 29.3 శాతం ఉండగా జిల్లాలో 36.3 శాతం బాల్య వివాహాలు జరగాయని 13.6 శాతం గర్భం దాల్చినట్టు అధికారిక నివేదికలు ఉండటం విచారకరమన్నారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో 8,13,901 మంది గర్భం దాల్చారని వారిలో 18 ఏళ్ల లోపు 51,414 మంది(6.32 శాతం)ఉన్నట్టు వైద్య ఆరోగ్య శాఖ గుర్తించిందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని జిల్లాలో బాల్య వివాహాలు నిర్మూలనలో అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఎంఈఓ సుబ్బయ్య, ఎంఈఓ 2 పురుషోత్తం, డిసిపిఓ దినేష్, డిస్టిక్ ఇమ్యూనికేషన్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు,, డాక్టర్ సామ్సన్, డాక్టర్ బాలరాజు, ఏ ఎల్ ఓ రామకృష్ణ, సిడిపియు పురుషోత్తం,, ఎస్ఎఆర్‌డి ఎస్ లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, ఏసిడిపిఓ సుచిత్ర,సంక్షేమ సేవ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.